# దీక్షిత
దిన పత్రిక

హైదరాబాద్
15-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 4
సంపుటి: 1
సంచిక: 147

ఎడిటర్ : సందీప్ వెల్లూరి    ప్రచురణ: హైదరాబాద్, రంగారెడ్డి , మెదక్


## సామాన్యుడికీ అర్థమయ్యేలా భూభారతి

ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జూన్ 2 నాటికి సమగ్ర చట్టం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారు చేసిందే భూ భారతి 2025 చట్టం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శిల్ప కళావేదికలో జరిగిన భూభారతి ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో



3లో

## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్ కౌంటర్ దాఖలు

ఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వివాదంపై 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్న నేపథ్యంలో ముందుగానే తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. కంచ గచ్చిబౌలి భూములు అటవీ భూములు కావని తెలంగాణ సర్కార్ అంటోంది. దీనిని అనుసరించే కౌంటర్ దాఖలు చేసింది. 20 ఏళ్లుగా ఖాళీగా ఉండటం వల్ల అక్కడ పొదలు పెరిగాయని, అటవీ రెవెన్యూ రికార్డుల్లో వాటిని అటవీ భూములుగా పేర్కొనలేదనేది తెలంగాణ ప్రభుత్వ వాదన. ఆ భూములకు ఎలాంటి కంచలేదని, కంచె ఏర్పాటు చేసేందుకు తాము ప్రయత్నం చేశామని, ఈ భూముల్లో ఎలాంటి జంతువులు లేవని కౌంటర్ లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.




2లో

## చైనా స్మార్ట్‌ఫోన్లపై సుంకాలు

✦ ఎలక్ట్రానిక్స్‌పై కూడా: ట్రంప్ మినహాయింపు లేదని వెల్లడి

వాషింగ్టన్: ప్రతీకార సుంకాలు విధించినా, నేరుగా బెదిరించినా చైనా దారికి రాకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడుతున్నారు. ఆ దేశంపై మరింతగా కత్తులు నూరుతున్నారు. చైనా స్మార్ట్ ఫోన్లతో పాటు ఆ దేశ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు విధించనున్నట్టు ఆయన తాజాగా ప్రకటించారు. అవి ఎంత శాతమన్నది

## కొలువుల జాతర మొదలు పెడతాం

ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమం

శాఖల వారీగా ఖాళీల ఖరారుకు త్వరలో సమావేశం నిర్వహిస్తాం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు విడుదల



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల నియామకాల జాతర మొదలు పెడతామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి, ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి రాష్ట్రం చరిత్ర సృష్టించిందన్నారు. వర్గీకరణ అమల్లోకి రావడంతో ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమమైందని, వర్గీకరణకు లోబడి త్వరలో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను.. ఎస్సీ వర్గీకరణపై మంత్రివర్గ ఉపసంఘం కోచైర్మన్, మంత్రి దామోదర రాజ నర్సింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, దీనిపై ఏర్పాటైన వన్‌మ్యాన్ జ్యుడీయల్ కమిషన్ చైర్మన్ జస్టిస్

## భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం

గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది

చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు

రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి

2లో



## ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం

## పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తా

రాజకీయమంటే మభ్యపెట్టడంకాదు..

దారి చూపడమని పది నెలల్లో చూపాం

ఒక్క కుటుంబాన్నైనా నాడు బాగు చేశారా?

ఇంకా కుటుంబాలను నాశనం చేశారు

వైసీపీ నాయకులపై చంద్రబాబు ధ్వజం

పొన్నెకల్లులో 369 కుటుంబాల దత్తత

గుంటూరు: “మీ జీవితంలో కనీసం ఒక్క కుటుంబాన్నైనా బాగుచేశారా? ఇంకా చెప్పాలంటే కుటుంబాలను నాశనం చేశారు. అలాంటి మీరా రాజకీయాల గురించి మాట్లాడేది?” అంటూ వైసీపీ నేతలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రబోధించిన ‘పే బ్యాక్ టూ ద సొసైటీ’ స్ఫూర్తితోనే పీ4 కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.102 కోట్లు విలువచేసే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన

- మిగతా 2వ పేజీలో



## నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం

✦ ఎన్టీఆర్ జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన

✦ రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి


✦ నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని, ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించని, రైతులకు నష్టం కలిగించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడి

## రాజ్యాంగ విధ్వంసకారి కాంగ్రెస్

- ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- ఆ పార్టీ ఓటు బ్యాంకు అనే వైరస్‌ను వ్యాప్తి చేసింది
- కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలతో సామాన్య ముస్లింలు నష్టపోయారు
- ముస్లింలపై అభిమానం ఉంటే కాంగ్రెస్ అధ్యక్ష పదవి ముస్లింకు ఇవ్వాలి

హిసార్: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. రాజ్యాంగ విధ్వంసకారిగా కాంగ్రెస్ మారిపోయిందంటూ ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్ల సాధారణ ముస్లింలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఘోరంగా అవమానించిందని మండిపడ్డారు. సోమవారం హరియాణా రాష్ట్రం హిసార్‌లోని మహారాజా అగ్రసేన్ ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం హిసార్%-%అయోధ్య మధ్య తొలి కమర్షియల్ విమానాన్ని ప్రారంభించారు. అలాగే యమునానగర్ జిల్లాలోని దీనబందు చోటూ రామ్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల అల్ట్రా%-%క్రిటికల్



2లో

2లో




## మారుతున్న వాతావరణం..

- మండే ఎండలు.. పిడుగుల వాన.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నౌకాస్టుతో అప్రమత్తం చేసేందుకు వాతావరణ శాఖ యత్నం
- గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో మార్చిలోనే మే నెల స్థాయిలో ఎండలు
- వచ్చే నెలలో 50 డిగ్రీలు నమోదుకావచ్చని అంచనాలు

విశాఖపట్నం:చైత్రం ప్రారంభంలోనే మాడుపగిలే ఎండలు కాస్తున్నాయి. ఇదే సమయంలో నిమిషాల వ్యవధిలో కారుమబ్బులు కమ్ముకుని ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములు పిడుగులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోతోంది. ఆరుబయట ప్రధానంగా పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు, పశువులు, కాపరులు పిడుగులకు మృత్యువాత పడుతున్నారు. అనూహ్యంగా మారిపోతున్న వాతావరణతో పంట నష్టంతో పాటు ప్రాణ నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. అసాధారణ వాతావరణ మార్పులపై అందుబాటులోకి వచ్చిన ‘నౌకాస్టు’ విధానంలో హెచ్చరికలు జారీచేస్తున్నా ఉపశమనం లభించడం లేదు. సాధారణంగా మే నెలలో ఎండ తీవ్రతకు వాతావరణ అనిశ్చితి నెలకొని ఈదురుగాలులు వీస్తుంటాయి. పిడుగులుతో వడగళ్ల వానలు కురుస్తుంటాయి. అటువంటిది గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో మార్చి, ఏప్రిల్ నెలల్లోనే అసాధారణంగా ఎండలు పెరిగి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత నెలలో దేశంలో అనేకచోట్ల 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే తీవ్రత రోజుల తరబడి

# ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 369 బంగారు కుటుంబాలను (నిరుపేద కుటుంబాలను) ఆయన మార్గదర్శులుగా ముందుకు వచ్చిన ప్రముఖులకు దత్తత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆయన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొందిన అనిల్, కొరివి రత్నలతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వీరిలో రత్నలత ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా, అనిల్ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. "గతంలో జన్మభూమి కార్యక్రమానికి నేను పిలుపునిచ్చిన సమయంలో విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో రాష్ట్రంలో స్కూళ్లు కట్టించారు. ఆ విద్యావకాశాలను అందుకుని అనిల్, రత్నలత వంటి అనేక మంది జీవితాలు మార్చుకున్నారు. మనం ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల చొప్పున వారి చదువులకు సహాయం చేశాం. వారు ఇప్పుడు ఏడాదికి రూ.60 లక్షలు చొప్పున సంపాదిస్తున్నారు. ఒకటి, రెండు కుటుంబాలను వారు కూడా దత్తత తీసుకోవడం బాగుంటుంది" అని చంద్రబాబు సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "పేదరికం లేని సమాజానికి శ్రీకారం చుట్టా. ఆ సంకల్పాన్ని సాధించి తీరుతా. అర్థం చేసుకుంటే అందరికీ బంగారు భవిష్యత్తే.. 2004, 2019లాగా ఆలోచిస్తే..నాకు వైకుంఠపాళే. మళ్లీ మొదటికి వస్తుంది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. 2019-24 మధ్య కాలాన్ని చూశారు. అంతటి అరాచకాన్ని ఎప్పుడూ చూసి ఉండరు. ఇప్పుడు తిరిగి రాజధానిని ప్రపంచం మొత్తం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అయిన అంబేడ్కర్ జయంతి రోజున పీ-4 కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. అణగారిన, పేద కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ చదువుకోవడానికి బరోడా మహారాజు సహాయం చేశారు. ఆ విధంగా సహాయం చేయబట్టే బరోడా మహారాజు చరిత్రలో నిలిచిపోయారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌ను బ్రాహ్మణ కుటుంబం ఆదుకోబట్టే ఆయన అంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నారు. పేదరికం లేని సమాజ సమాజ సాధన కోసం నేను సంకల్పం తీసుకున్నాను. అదే పీ-4 కార్యక్రమం." "గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్ఆర్ఎం, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందిస్తాం. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం."

రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి కట్టాం

"రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నాలాంటి వారు కూడా బయటకురాలేని పరిస్థితి. ఇప్పుడు మన పాలనలో స్వర్ణయుగం రానుంది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతోనే జనసేన, బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచాం. ఆవిర్భావం నుంచీ కుల వివక్షపై టీడీపీ యుద్ధం చేసింది. జీవో నం..694 ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయుల్లో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అంబేడ్కర్‌కు భారతరత్న వచ్చింది. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే ఎస్సీ వర్గానికి చెందిన కే.ఎల్.నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం." గుంటూరుజిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. మూడున్నర గంటలపాటు సాగిన సభలో సభికులకు విసుగురాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపన్యాసం సాగింది. సభికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మొదలైన ఉపన్యాసం ఎన్నోరకాల భావోద్వేగాలకు వేదికైంది. చంద్రబాబు యువతలో జోష్ నింపుతూనే, వారికి బాధ్యత గుర్తుచేశారు. తమ తప్పులను సైతం నవ్వుతూనే అంగీకరిస్తూ, వైసీపీ అబద్ధపు ప్రచారాలతో అందరం మోసపోయామని వ్యాఖ్యానించారు.



# భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం

హైదరాబాద్,:తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చారని, ధరణి పీడకలగా మారిందని, అందుకే, రైతుల సమస్యలు పరిష్కరించే చుట్టంలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, తర్వాత ప్రతి జిల్లాలోని ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. చివరకు, భూముల వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్- 2025 (భూ భారతి)' చట్టాన్ని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. "తెలంగాణలో ధరణి పీడకలగా మారింది. తహసీల్దార్‌ను తగులపెట్టే స్థాయికి, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమైంది. సిరిసిల్లలో ఒక మహిళ అధికారుల చుట్టూ తిరిగినా.. తహసీల్దార్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో తాళిబొట్టును కార్యాలయానికి వేలాడదీసి.. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసే దాకా వెళ్లింది. కానీ, భూ వివాదాలకు రెవెన్యూ సిబ్బంది మూలమంటూ వారిని దోషులుగా, దొంగలుగా చిత్రీకరించి.. ఆ భూముల చట్టాలను కొద్దిమందికి చుట్టాలుగా మార్చి.. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, చెప్పినట్లే.. ప్రజల అభిప్రాయాలను సేకరించి.. రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి సరళంగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని చెప్పారు. తమ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని సంపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని దొంగలు, దోపిడిదారులు, అవినీతిపరులుగా చిత్రీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యక్తులు తప్పు చేస్తే కఠినంగా ఉంటామని, అంతే తప్ప వ్యవస్థను దోషిగా నిలబెట్టడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. ఇంత గొప్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరవేసే ప్రతినిధులు రెవెన్యూ సిబ్బందేనని, భూ భారతిని అమలు చేసేది వారేనని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామాలకు వెళ్లి.. ప్రతిష్ఠకు ఎక్కడ భంగం కలిగిందో.. అక్కడే ప్రక్షాళన చేసి, త ప్పులను కడిగేయాలని పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్లు నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఏ గ్రామానికి వెళ్లినా రైతులు భోజనం పెట్టి, గౌరవం ఇచ్చే విధంగా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మనుషులకు ఆధార్ ఉన్నట్లే.. భూమికి భూధార్ తీసుకొస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రతి కమతానికి భూధార్ నంబర్ ఇస్తామని, భూమి సరిహద్దులను పక్కాగా కొలిచి కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కొలతలు వేసి.. హద్దులు నిర్ణయించి.. భవిష్యత్తులో ఏ సమస్యలు రాకుండా చట్టాలను బలోపేతం చేద్దామన్నారు. భూమిపై హక్కులు కోల్పోయిన రైతులకు తిరిగి హక్కు కల్పించే ఉద్దేశంతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సరళంగా.. సామాన్యులకు అర్థమయ్యేలా.. ఎటువంటి మతలబులూ లేకుండా తీసుకొచ్చిన అద్భుత చట్టమిదని చెప్పారు. "భూమితో పెనవేసుకున్న రైతుల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ ధరణి చట్టం తెచ్చారు. పదేళ్లపాటు అసెంబ్లీలో చర్చకు వచ్చిన ప్రతి సందర్భంలో ధరణి శాపంగా మారిందని, రైతుల హక్కులను కొద్దిమంది పెత్తందారుల కాళ్ల దగ్గర పెడుతున్నారని చెబితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 24 లక్షల ఎకరాలపై హక్కులను కాలరాశారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పాం.

# చైనా స్మార్ట్‌ఫోన్లపై సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం వెల్లడిస్తానని తెలిపారు. "ఎలక్ట్రానిక్ వస్తువులకు నేను ప్రకటించిన సుంకాల మినహాయింపు చైనాకు వర్తించబోదు. వాటిపై కేవలం సుంకాల శాతం మార్పుచేర్పులు చేయబోతున్నామంతే" అని ఆదివారం ట్రంప్ వెల్లడించారు. "చైనా ఎలక్ట్రానిక్ వస్తువులకు సెమీ కండక్టర్ టారిఫ్‌లు వర్తించవచ్చని వాణిజ్య మంత్రి హెువార్డ్ లెట్నిక్ చెప్పుకొచ్చారు. అమెరికాకు అవసరమైన ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఔషధాలు.. ఇలా అన్ని వస్తువులూ దేశీయంగానే తయారు కావాలన్నది అధ్యక్షుని ఆలోచన అన్నారు. స్మార్ట్‌ఫోన్లతో పాటు చైనా నుంచి దిగుమతయ్యే అన్నిరకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులనూ ఆ దేశంపై విధించిన 145 శాతం టారిఫ్ నుంచి మినహాయిస్తున్నట్టు అమెరికా కస్టమ్స్ విభాగం శనివారం నోటీసులో వెల్లడించడం తెలిసిందే. ఈ అంశంపై రెండు రోజుల్లోనే ట్రంప్ పిల్లమొగ్గ వేశారు. ఆ నోటీసు వాస్తవం కాదంటూ సొంత సోషల్ మీడియా హాండిల్ ట్రూత్‌సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికాకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల సరఫరాపై త్వరలో నేషనల్ సెక్యూరిటీ టారిఫ్స్ ఇన్వెస్టిగేషన్స్ భేటీలో కూలంకషంగా చర్చిస్తామని చెప్పుకొచ్చారు.

# కొలువుల జాతర మొదలు పెడతాం

(మొదటి పేజీ తరువాయి)

షమీమ్ అక్తర్, ఇతరఅధికారులతో కలిసి ఉత్తమ్ విడుదల చేశారు. ఉత్తర్వుల తొలి ప్రతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రక అంశమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక, దేశంలోనే వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. వర్గీకరణకు సంబంధించిన గెజిట్ విడుదలతో పాటు నాలుగు జీఓలు జారీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ అమల్లోకి రావడంతో అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సమీక్షలో శాఖల వారీగా ఉద్యోగ ఖాళీలు ఖరారు చేస్తామని, ఆ తర్వాత ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగ ప్రకటనలు జారీ చేస్తామని అన్నారు. మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ.. వర్గీకరణకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కులాల్లోని అన్ని వర్గాల నుంచి దాదాపు 8 వేలకు పైబడి వినతులు స్వీకరించినట్లు చెప్పారు. వాటిని కూలంకషంగా పరిశీలన చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసిన వన్‌మెన్ కమిషన్.. అభిప్రాయాలు స్వీకరించి వాటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించిందని చెప్పారు.

# మారుతున్న వాతావరణం..

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతూనే ఉంది. వచ్చే నెలలో కొన్నిచోట్ల 50 డిగ్రీల మార్కుకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వచ్చే నెలలో కురిసే అకాల వర్షాలు మరింత కలవరపెడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు ఓఎసఆర్‌యూ భానుకుమార్ హెచ్చరించారు. వేసవి తీవ్రత పెరిగేకొద్దీ పొడిగాలి, తడిగాలి (తేమతో ఉండేది) ఒకచోట కలుస్తాయి. పొడిగాలి ఒత్తిడితో తడిగాలి పైకి లేచి క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడతాయి. భూఉపరితలం నుంచి మేఘాలు పైకి వెళ్లే కొద్దీ దాంట్లో ఉష్ణోగ్రతలు తగ్గి.. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మైనస్ డిగ్రీలు ఉంటుంది. దీంతో మేఘాల్లో మంచు గడ్డలు ఏర్పడతాయి. అలా 12 నుంచి 13 కిలోమీటర్లు ఎత్తు వరకు మేఘాల్లో మైనస్ 80 డిగ్రీలు ఉంటుంది. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మంచు గడ్డల వల్ల మేఘాల బరువు పెరిగి, 12 నుంచి 13 కి.మీ.కు వెళ్లేసరికి బరువు భరించలేక ఆ మేఘాలు విచ్ఛిన్నమవుతాయి. దీనినే క్లౌడ్ బరస్ట్ అంటారు. ఆ క్షణాల్లో ప్రచండ వేగంతో గాలులు వీస్తాయి. అప్పుడే కళ్లు మిరుమిట్లు గొలిపేలా మెరుపులు, ఉరుములు సంభవిస్తాయి. పిడుగులు పడతాయి. ఇదంతా ఐదు నిమిషాలకు అటుఇటుగా ముగిసి భారీ వర్షం ప్రారంభమవుతుంది పైనున్న మంచుగడ్డలు కింద పడేటప్పుడు కొన్ని కరిగిపోగా మిగిలినవి వడగళ్లుగా భూమిపై పడతాయి. మొత్తం ప్రక్రియ గంటలోపే ముగుస్తోంది. క్యుములోనింబస్ మేఘాలు ఉధృతంగా ఉన్నప్పుడు ప్రజలు ఆరుబయట సంచరించవద్దని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కలెక్టర్ ఎస్. లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి నేడు పరిశీలించారు. అనంతరం రాయనపాడు, పైడూరుపాడు ప్రాంతాల్లో పర్యటించి, ధాన్యం రాశులను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఐఈ సందర్భంగా పలువురు రైతులు మంత్రి ఎదుట తమ ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, తరుగు పేరుతో అధికంగా కోతలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకే తాను పర్యటిస్తున్నట్లు మంత్రి రైతులకు తెలిపారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, "నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా అయినా ధాన్యం సేకరిస్తాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లకు చెల్లించాల్సిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని, మిల్లర్లకు అండగా నిలిచినప్పుడు వారు కూడా రైతులకు సహకరించాలని సూచించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఎంత ధాన్యం పండినా, లక్ష మెట్రిక్ టన్నులు అయినా, రెండు లక్షల మెట్రిక్ టన్నులు అయినా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఆందోళనకు గురై తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వానికి మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, ట్రక్ షీట్ జనరేట్ అయిన 24 గంటల్లోపే ధాన్యం కొనుగోలు సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ఆయన భరోసా కల్పించారు. ఎన్టీఆర్ జిల్లాలో బుడమేరు వరదల కారణంగా దాళ్వా పంట ఆలస్యమైనందున, ఖరీఫ్‌లో నమోదైన ఈ-పంటను రబీకి మార్చేలా వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే అధికారులను ఆదేశించి, ఆ వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు.

# రాజ్యాంగ విధ్వంసకారి కాంగ్రెస్



మోడ్రన్ థర్మన్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రెండుచోట్లా సభల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రమాదంలో పడ్డప్పుడల్లా రాజ్యాంగాన్ని అణచివేశారని చెప్పారు. మోదీ ప్రసంగం ఆయన మాటల్లోనే...

**ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను విస్మరించిన కాంగ్రెస్**

"దేశంలో నేడు దురదృష్టం ఏమిటో చూడండి. రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వ్యక్తులే నేడు అదే రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభివృద్ధికి పాలకులు కృషి చేయాలని రాజ్యాంగం చెబుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆయా వర్గాలను విస్మరించాయి. సమాజంలో సమానత్వం రావాలని అంబేడ్కర్ ఆశించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు అనే వైరస్‌ను వ్యాప్తి చేసింది. పవిత్రమైన రాజ్యాంగాన్ని కేవలం అధికారం కోసం ఆయుధంగా వాడుకుంది. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో మంచినీరు ఆ పార్టీ నాయకుల స్విమ్మింగ్ పూల్స్‌కు చేరింది కానీ గ్రామాలకు చేరుకోలేదు. స్వాతంత్ర్యం వచ్చి70 ఏళ్లు గడిచినా గ్రామాల్లో 16% ఇళ్లకు కూడా కుళాయి నీరు రాలేదు. కాంగ్రెస్ విధానాల వల్ల నష్టపోయింది ఎవరు? ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు కాదా? మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలకు తాగునీరు అందించడంపై దృష్టి పెట్టాం. గత ఏడేళ్లలో 12 కోట్ల కుళాయి నీటి కనెక్షన్లు ఇచ్చాం. దేశంలో ప్రస్తుతం 80% ఇళ్లకు కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. మిగతా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వడం తథ్యం. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నాం. హవాయి చెప్పులు ధరించేవారు కూడా విమానాల్లో ప్రయాణించేలా చేయాలన్నదే మా లక్ష్యం. అది ఇప్పుడిప్పుడే సాకారం అవుతోంది. గత పదేళ్లలో కోట్లాది మంది ప్రజలు తొలిసారిగా విమాన ప్రయాణం చేశారు. గతంలో సరైన రైల్వేస్టేషన్లు లేనిచోట కూడా ఇప్పుడు ఎయిర్‌పోర్టులు నిర్మిస్తున్నాం. 2014 కంటే ముందు దేశంలో 74 ఎయిర్‌పోర్టులు ఉండేవి. ప్రస్తుతం ఆ సంఖ్య 150కు చేరింది. మన ఎయిర్‌లైన్ సంస్థలు 2,000 కొత్త విమానాల కోసం ఆర్డర్ ఇచ్చాయి. కొత్త విమానాలతో ఎన్నో ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. పరుగు ఆపని అభివృద్ధి, వేగవంతమైన అభివృద్ధి.. ఇదే బీజేపీ ప్రభుత్వాల మంత్రం. పేదలు, గిరిజనులు, మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలన్నదే మా ధ్యేయం. మా ప్రతి నిర్ణయం, ప్రతి విధానం అంబేడ్కర్‌కే అంకితం. సామాజిక న్యాయంపై కాంగ్రెస్ పెద్దపెద్ద మాటలు చెబుతోంది. కానీ, అంబేడ్కర్‌కు, చౌదరి చరణ్‌సింగ్‌కు కాంగ్రెస్ భారతరత్న పురస్కారాలు ఇవ్వలేదన్న సంగతి మనం మర్చిపోవద్దు. అంబేడ్కర్‌కు మరణానంతరం భారతరత్న దక్కిందంటే అందుకు కారణం బీజేపీ. చౌదరి చరణ్‌సింగ్‌కు బీజేపీ ప్రభుత్వమే భారతరత్న ఇచ్చింది. అంబేడ్కర్ జయంతి చాలా ముఖ్యమైన రోజు. ఇది మనందరికీ రెండో దీపావళి. 2013 చివర్లో కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి హడావుడిగా సవరణలు తీసుకొచ్చింది. ఎన్నికల్లో ఓట్ల కోసమే కుతంత్రాలకు పాల్పడింది. రాజ్యాంగాన్ని ధిక్కరించి మరీ వక్ఫ్ చట్టంలో సవరణలు చేశారు. ఇది అంబేడ్కర్‌ను అవమానించడం కాదా? ఓటు బ్యాంకు కోసం ఆరాటపడింది ఎవరు? ముస్లింలపై కాంగ్రెస్‌కు నిజంగా అభిమానం ఉంటే ఆ పార్టీ అధినేతగా ముస్లింను నియమించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 50 శాతం టికెట్లు ముస్లింలకే ఇవ్వాలి. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయదు.

# సామాన్యుడికీ అర్థమయ్యేలా భూభారతి



(మొదటి పేజీ తరువాయి)

భూమితో పెన వేసుకున్న ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు ధరణి చట్టం తెచ్చారని భట్టి విమర్శించారు. ధరణి రైతుల పాలిట శాపంగా మారిందని, కొంతమంది పెత్తందారుల కాళ్ల వద్ద రైతుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉందని.. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో ఎంత మొత్తుకున్నా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో పేదలకు పంపిణీ చేసిన 24 లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కులను గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి కాలరాసిందని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని పాదయాత్రలో రైతులకు భరోసా ఇచ్చామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.

**జన్మ ధన్యమైంది: పొంగులేటి**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మ ధన్యమైందని అన్నారు. అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారని వివరించారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. మే మొదటి వారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి ఫిర్యాదులు స్వీకరించి భూభారతి చట్టాన్ని పటిష్టపరుస్తామన్నారు. జూన్ 2వ తేదీ నాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ గత చట్టంలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది భూ భారతి పోర్టల్‌ను రూపొందించినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత గొప్ప రెవెన్యూ చట్టంగా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలో అంగరంగ వైభవంగా అంబేద్కర్ 134 జయంతి

**రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు,అంబేద్కర్ ఆశయాల తో ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ**

**జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**నిర్మల్ ఏప్రిల్ 14:** భైంసా పట్టణ కేంద్రంలోరాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికి లేదని, అది దేశ ప్రజల పవిత్ర గ్రంథమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, భైంసాలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడుతున్నారని, ఆయన చేసిన సేవ ప్రపంచానికి చాటాలని కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, పంచ తీర్థాల పేరుతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఏ పార్టీలైనా, ఈ ప్రభుత్వాలైన అంబేద్కర్ గౌరవిస్తున్నాయని, తెలంగాణలో గత ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, ట్యాంక్ బండ్ వద్ద 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, మహనీయుని సేవలను గుర్తించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచారన్నారు. న్యాయ మంత్రిత్వ శాఖలో, సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని వల్లే నేడు దేశం గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన సూచించిన మార్గంలో నడుచుకోవాలన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ ఘనంగా సంబరాలు చేసుకోవాలని..

**మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి**

**పాలాభిషేకం చేసి పుష్ప హారాలు నిమర్పించారు**

**నిర్మల్ ఏప్రిల్ 14:** నిర్మల్ జిల్లా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి, నిర్మల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అంబేద్కర్ గారు ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పతనాన్ని సంతరించుకున్నది. ఆయన జీవిత సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం నేటికీ ప్రజల జీవితాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్నాయి," అని పేర్కొన్నారు. కులమత భేదాలను తొలగించి, ఒక్కొక్కరికీ హక్కుల్ని కల్పించేందుకు అంబేద్కర్ పోరాడిన తీరును గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి, వాటిని అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రదర్శిస్తూ, అంబేద్కర్ జీవితం, విజ్ఞానం పట్ల గౌరవం తెలియజేశారు. ధర్మాజీ రాజేందర్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్, ముడుసు సత్యనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు, మేడరం ప్రదీప్ తాజా మాజీ కౌన్సిలర్, రమణ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్, లక్కకుల నరహరి తాజా మాజీ కౌన్సిలర్,కొప్పుల శ్రీధర్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, పాకాల రాంచేందర్, అనుముల భాస్కర్, రవి, నీగులపు సంజీవ్, రాఘవేందర్, వినయ్, గజేందర్ తాజా మాజీ కౌన్సిలర్, సుధాకర్ మాజీ కౌన్సిలర్, వంశీ, మాధవ్ రావు మండల్ కన్వీనర్, ఐటీ చందు మాజీ టెంపుల్ చైర్మన్, పాతని భూమేష్ మాజీ వైస్ ఎంపీపీ, మహేష్ మాజీ టెంపుల్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు



## ఏప్రిల్ 14 నేడు దేవరకొండ ,మల్లేపల్లిలో నిర్వహించబోయే భారీ ర్యాలీని విజయవంతం చేయండి

**నల్గొండ ఏప్రిల్ 14 :** బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆ ల్ ఇండియా సమత సైనిక్ దళ్ జ్యోతిబాపూలే. జయంతి.ఏప్రిల్ 11. ఏప్రిల్



14 ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుల జయాంతులను పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని దిండి ఎక్స్ రోడ్ నుండి అంబేద్కర్ స్టాచ్ వద్దకు భారీ ర్యాలీ ని భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు పిలుపునిచ్చారు తనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా. ధర్మాపురం శ్రీనును నియమిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి . దళిత డాక్టర్.బుర్రి వెంకన్న స్థానిక ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేశారు

## రామేశ్వరం బండలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్

**పటాన్చెరు ఏప్రిల్ 14 :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రామేశ్వరం బండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అంబేద్కర్ సేవలపై ప్రసంగించారు.

**అంబేద్కర్ గారి సేవలు %-% యువతకు మార్గదర్శనం:**
ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి. ఆయనను ఒక వర్గానికి పరిమితం చేయడం అన్యాయం. దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల కోసం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం సార్వజనీనంగా ఉండాలి. ఆయన రచించిన రాజ్యాంగం మనకు సమానత్వాన్ని, స్వేచ్ఛను, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించింది. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను అవలంబించి దేశ సేవలో ముందుండాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అనంతిరెడ్డి యువ నాయకుడు పృధ్వీరాజ్ , గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తుల సమగ్ర సహకారంతో ఈ వేడుక



విజయవంతంగా జరిగింది. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్య ప్రదర్శనలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. అంబేద్కర్ జీవితం, భావాలు ప్రతిబింబించే ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వీధి చుట్టూ అలంకరణలు, యువత ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ పెద్దలు ఈ విగ్రహావిష్కరణ గ్రామానికి గౌరవాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు.

## పటాన్ చెరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి ఏప్రిల్ 14:ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పటాన్ చెరు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంగారెడ్డిమాజీశాసనసభ్యులు సత్తన్న, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, ఎస్సి.ఆర్.పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్, లు మాట్లడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకోసం అందరూ కృషి చేయాలని రాజ్యంగ ఫలాలు అందరికి అందాలని రాజ్యాధికారం దిశగా బి.సి.ఎస్సి.ఎస్టీలు మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని ఓటు అనేఆయుదాన్నిఅమ్ముకోకుండాసరైన వ్యక్తులను ఎన్నుకొని అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు ప్రజాకుల సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




## వెలివాడల బ్రతుకులలో తొలిపొద్దు బాబాసాహెబ్ అంబేద్కర్

**మహబూబ్ నగర్ జిల్లా కారుకొండలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ**

**ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య**

**అతిథులుగా పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు**

**రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఎం. సరళ, ప్రధాన కార్యదర్శి రమ, జిల్లా అధ్యక్షులు కావలి రమేష్ వివిధ మాల సంఘాల నాయకులు**

**మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 :** తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం కారుకొండ గ్రామం లో జరిగినభారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి. చెన్నయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ వెలివాడ ప్రజల దాస్యవిముక్తికి 134 ఏండ్ల క్రితం పుణ్యదంపతులు భీమాబాయి, రాంజీ లకు 14 వ సంతానంగా పుట్టిన బీంరావు అంబేద్కర్ అప్పుడు ఉన్న దుర్భరమైన కులవ్యవస్థ లో అనేక కష్టాలను అవమానాలను భరిస్తూ ప్రపంచం లోనే



గొప్పచదువులు చదివి ఈ దేశం లోని అణగారిన ప్రజలకు సమాన హక్కులుఅవకాశాలను కల్పించడమే తన జీవితాశయమని ఆ దిశగా వివిధ దశలలో మహాద్ చెరువు పోరాటం, నాసిక్ లో అంటరానివారి దేవాలయ ప్రవేశం, ప్రత్యేక నియోజకవర్గాలు సాధించటంతో పాటు ఓటు హక్కును అణగారిన వర్గాలకు ప్రసాదించిన యోధుడు అంబేద్కర్ అని వక్తలు కొని ఆడినారు,

బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించటం ద్వారా స్త్రీల తో పాటు ఈ దేశంలో అట్టడుగున ఉన్న ప్రజల జీవితాల్లో వెలుగులు పూశాయన్నది కాదనలేని సత్యం అని మహనీయుని సేవలను ఉద్యమాలను కొనియడం జరిగింది, ఈ కార్యక్రమం అనంతరం అతిధులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు దళిత బహుజన ఉద్యమ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.0

## మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**విద్యార్థులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలి.**

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్.**

**చేవెళ్ల : ఏప్రిల్ 14 2025.:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మరియు కామ్రేడ్ జార్జ్ రెడ్డి వర్ధంతి నీ చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, కామ్రేడ్ జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది... ఈ సందర్భంగా పిడిఎస్యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, సంఘసంస్కర్త, భారత




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యుల హక్కుల కోసం ఏనలేని పోరాటం చేశారు. అని అన్నారు. అదేవిధంగా 1971 దశకంలో కామ్రేడ్ జార్జి రెడ్డి ఇచ్చిన నినాదం " జీనా హై తో మర్నాసీకో, కదం కదం ఫర్ లడ్నా సిఖో " అనె నినాదంతో విద్యార్థులందరినీ ఒకథాటిపైకి తీసుకువచ్చి ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్ సంస్థను స్థాపించి మనువాద అరాచకకు శక్తులు ఆధిపత్యం ఎదిరించి అణగారిన వర్గాల విద్యార్థులకు బిగిపిడికి జెండాను అందించాడు. ఆ తర్వాత జరిగిన క్యాంపస్ ఎలక్షన్లలో విజయ పతాకం ఎగరవేశాడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి. శ్రీకాకుళం నక్సల్బరీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో జార్జ్ విప్లవ పంతాను ఎంచుకున్నాడు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు : చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, సురేష్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు మేతరి అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

